జైట్లీ గారి ఉత్తరానికి విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షిద్ గారి జవాబు:

# సల్మాన్ ఖుర్షిద్

విదేశాంగ వ్యవహారాల మంత్రి

భారత దేశం

ఉత్తరం నం: 10577/EAM/2013

డిసెంబరు 13, 2013

చేరవలసిన చిరునామా:

గౌరవ అధ్యక్షులు,

రాజ్య సభ

క్రొత్త ఢిల్లీ

అయ్యా,

ఇది డిసెంబరు 5, 2013 నాడు శ్రీ అరుణ్ జైట్లీగారు, ప్రతిపక్ష నాయకులు (రాజ్య సభ), బంగ్లాదేశ్ తో భౌగోళిక సరిహద్దు విషయంపై తయారు చేసిన రాజ్యాంగ (నూట పంతొమ్మిదవ) సవరణ బిల్లు, 2013 ను ప్రవేశపెట్టే ప్రక్రియను వ్యతిరేకిస్తూ రాజ్య సభ సెక్రటరీ జెనరల్ గారికి వ్రాసిన ఉత్తరం గురించిన విషయం.

భారత భౌగోళిక స్వరూపం అనేది భారత రాజ్యాంగ మౌళిక స్వరూపంలో భాగమని, అందువలన రాజ్యాంగ సవరణ ద్వారా భారత దేశ సరిహద్దులలో మార్పులు చేర్పులపై చట్టంచేసే అధికారం పార్లమెంటుకి లేదని శ్రీ అరుణ్ జైట్లీ గారు వ్రాసారు. కానీ, అది తప్పు, ఎందుకంటే ఒక సార్వభౌమత్వం కలిగిన దేశంగా, భారత దేశానికి విదేశీ ప్రాంతాలను కొనేందుకు లేక మార్చే, లేక వదులుకొనే హక్కులు దానికి స్వాభావికం, అటువంటి హకులు దేశానికి లేవని చెప్పడం దేశ అవసరాలకు వ్యతిరేకం.

ఈ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన పలు తీర్పుల వెలుగులో శ్రీ అరుణ్ జైట్లీ గారు ప్రచారం చేస్తున్న వాదన చట్ట పరిదిలో నిలబడదు, నిరూపించలేరు. సుప్రీం కోర్టు యొక్క 8-జడ్జీలతో కూడిన బెంచి బెరుబారి ప్రాంతం (1), రే, (1960) 3 ఎస్.సి.ఆర్. 250 ఇలా తీర్పునిచ్చింది, భారత దేశం యొక్క ప్రాంతాన్ని విదేశాలకు వదులుకోవడంను ఆర్టికల్ 368 క్రింద రాజ్యాంగ సవరణ ద్వారా చేయవచ్చు, కానీ దానిని పార్లమెంటు ఆమోదంతో చేయడం కుదరదు. ఈ తీర్పు లోని కొన్ని వివరాలు ఇలా ఉన్నాయి:

*"46. ఈ ఒప్పందం ద్వారా భారత దేశంలోని కొన్ని భాగాలను పాకిస్తానుకు వదులుకొంటున్నట్టు అవుతుందని ఇది వరకే చెప్పాము; అంటే దానిని అమలు చేయడం అంటే ఆర్టికల్ 1 లో భాగాలను మార్చడం, ఆ ఆర్టికల్ నే సవరించడం, దానికి తోడు రాజ్యాంగంలోని మొదటి షెడ్యూలులోని కొన్ని సంబంధిత భాగాలను సవరించడం, ఎందుకంటే దాని అమలు వలన భారత దేశ కేంద్ర ప్రభుత్వం తమ ప్రాంతాన్ని కోల్పోయే పరిస్తితి ఉన్నదిగనుక. అటువంటి సవరణలు ఆర్టికల్ 368 క్రింద చేయవచ్చు. ఈ వాదనపై బేదాభిప్రాయం లేదు, దానిని ఎవరూ వ్యతిరేకించలేదు; దానినిబట్టి ఆర్టికల్ 368 క్రింద పార్లమెంటులో చట్టం చేయడం ద్వారా దేశ ప్రాంతాన్ని వాదులుకోవలసిన పరిస్తితిని సృష్టించే ఆ ఒప్పందాన్ని అమలు చేస్తూ, దానిలో భాగంగా బెరుబారీ ప్రాంతం 12వ విభాగం, అదేవిధంగా కూచ్-బెహార్ ప్రాంతంను పాకిస్తానుకు బదులుగా ఇవ్వవచ్చు. కానీ పార్లమెంటు, దాని మనోభావం ప్రకారం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 లో సవరణ చేస్తూ, దానిలో మన దేశ ప్రాంతాలను విదేశానికి అప్పగించే అధికారాన్ని ఒక అంశంగా చేయవచ్చు. అటువంటి చట్టాన్ని చేస్తే ఇటువంటి ఒప్పందాలపై ఆర్టికల్ 3 క్రింద చట్టం చేసే అధికారం పార్లమెంటుకు సంతరిస్తుంది. అలాకాకుంటే ఆర్టికల్ 368 క్రింద సరైన చట్టాన్ని చేస్తే అదిమాత్రమేకూడా ఆ ఒప్పందాన్ని అమలు చేసేందుకు దోహదపడుతుంది."*

*బెరుబారి* తీర్పులోని పారా 29లో ఉదహరించిన అభిప్రాయాన్ని కూడా పై వాదనకు మద్దతుగా సూచించవచ్చు:

*"29. అధికారాల విషయంలో ఏదైతే వర్తిస్తుందో అది నిషేదాలకు, పరిమితులకు కూడా అదేవిధంగా వర్తిస్తుంది. అంతేకాకుండా, రాజ్యాంగంలోని మూల సూత్రాలు దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన ఒక ముఖ్యమైన విషయంలో తీవ్ర పరిమితిని విధిస్తుందని ఆమోదించడం సులువైన విషయం ఏమీ కాదు. మనము మరోచోట పెర్కొనబోయే విషయం ఏమిటంటే, సార్వభౌమాదిపత్యం క్రింద ఉండే ప్రత్యేక గుణాల్లో దేశ భౌగోళిక ప్రాంతాల్లో కొన్నింటిని తప్పనిసరి పరిస్థితుల్లో వదులుకోవడం. వాదనలు తారా స్థాయికి చేరినప్పుడు, రాజ్యాంగంలో వాడిన ఏ పదం పైనైనా అనుమానాలు, ద్వంద్వ అర్థాలు ఉన్నాయని అనిపిస్తే రాజ్యాంగ మూల సూత్రాల ఆశయం సహాయంతో వాటిపై స్పస్తతను కోరవచ్చు. అందువలన, మూల సూత్రాలు సార్వభౌమత్వానికి*

*ఆపాదించే ముఖ్యమైన గుణాలపై పరిమితులను విదించాయి అనే శ్రీ చట్టర్జీ గారి వాదన సబబుకాదు."*

అంతేగాకుండా, భారత ప్రభుత్వంకు, సుకుమార్ సేన గుప్తా ల మధ్య జరిగిన కేసులో ఐదుగురు న్యాయాధిపతులతో కూడిన బెంచి బెరుబారి ప్రాంతం (1), రే, (1960) 3 ఎస్.సి.ఆర్. 250 తీర్పును ఉదాహరిస్తూ పేజీలు 545-561 లలో ఇలా అన్నది:

> 20. ఇదివరకే చెప్పిన విధంగా, 1974, 1982 లలో జరిగిన ఒప్పందాల ప్రకారం చూస్తే రాజ్యాంగం తొమ్మిదవ సవరణ క్రింద పేర్కొన్న బెరుబారి నం. 12 ప్రాంతంను దేనినయితే భారత దేశం నుండి తూర్పు పాకిస్తానుకు తరలించాలని అనుకోన్నామో, దానిని బంగ్లాదేశ్ కు తరలించడం లేదు, అదేవిధంగా దాహగ్రాం, అన్గార్పోతా ప్రాంతాలను వేటినయితే భారత దేశానికి తరలించాలని అనుకోన్నామమో వాటిని బంగ్లాదేశ్ ఉంచుకొంతున్నది అని మనకు స్పష్టం అవుతున్నది. 1974, 1982 లలో జరిగిన ఒప్పందాల తరువాత ఏ ప్రాంతాలనైనా మార్పిడి చేసుకోవాలని అనుకొంటే బంగ్లాదేశ్ కు ఏ ప్రాంతాలను తరలించాలని అనుకొంటున్నారో వాటిని, వాటి అమలు తేదీలను నిర్ణయించే ముందు రాజ్యాంగంలోని సంబందిత అంకాల్లో వాటి వివరాలకు తెలియజేయాలి అని ఈ బెంచి అభిప్రాయపడుతున్నది. బెరుబారిని భారత దేశంలో ఉంచుకోవడానికి ఇది అవసరం, అని బెంచి అనుకొంటున్నది.
>
> 21. ప్రవీన్యులైన అటార్నీ జెనరల్ గారు మాముందు ఇలా సెలవిచ్చారు, రాజ్యాంగానికి అటువంటి సవరణ అవసరమని మేము డివిజన్ బెంచి ముందు ఒప్పుకోవడంగానీ, అటువంటి చర్య అవసరమనిగానీ భావించడంలేదు. ప్రవీన్యులైన అటార్నీ జెనరల్ గారి అభిప్రాయం సబబేనని మేము భావిస్తున్నాము. *ఈ తీర్పును పూర్తిగా చదివిన తరువాత మాకు తోచింది ఏమిటంటే, ప్రవీన్యులైన అటార్నీ జెనరల్ గారు మాముందుంచిన అభిప్రాయం ఏమిటంటే ఒకవేళ 1974, 1982 లలో జరిగిన ఒప్పందాలు మన ప్రాంతాలను వదిలేసుకొనే ప్రక్రియ అయితే, అది రాజ్యాంగ ఆమోదాన్నో, సవరణనో చేసిఉండాల్సింది. ముందు పేర్కోన్న అంతర్జాతీయ చట్టంలో పేర్కొనబడిన వైఖరిని దృష్టిలో ఉంచుకొని డివిజన్ బెంచి దానిలో మన ప్రాంతాన్ని వదులుకొన్న దాఖలాలు లేవు అని నిర్ణయించింది. మేముకూడా ఆ వైఖరిని ఎంచుకొంటే (తొమ్మిదవ సవరణ లోని షెడ్యూల్-1 లోని మూడవ విభాగం లో*

*చూడండి) దానికి తోడు అమలు తేదీని ప్రకటించనందున, రాజ్యాంగంలో తొమ్మిదవ సవరణ పనికిరానిదిగాను, దానిని అమలులోకి తీసుకురాలేదుగనుక, 1974, 1982 లలో జరిగిన ఒప్పందాలలో ఏ ఒక్కదాన్నయినా అమలు చేసేందుకు రాజ్యాంగ సవరణ అవసరం లేదు.* దీనికి విభిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తపరచడం డివిజన్ బెంచి చేసిన తప్పిదం అని మేము భావిస్తున్నాము.

మరో విధంగా చెప్పాలంటే, ఆపైని తీర్పులో, బెరుబారి ప్రమాణం ప్రకారం చూస్తే, ఒక ప్రాంతంపై అధికారాన్ని మార్చడానికి రాజ్యాంగంలో సవరణ అవసరం, కానీ పైన పేర్కొన్న కేసు విషయంలో గౌరవ సుప్రీం కోర్టు నిర్ణయించిన విధంగా అక్కడ మన దేశ ప్రాంతాన్ని తరలించడం లేదు గనుక, దాని విషయంలో రాజ్యాంగ సవరణ అవసరం లేదు.

అందువలన, సార్వభౌమత్వానికి ప్రపంచవ్యాప్తంగా ఆపాదించే గున్నాన్ని గౌరవ భారత సుప్రీం కోర్టు గుర్తిస్తూ, దేశ భౌగోళిక మార్పులు చేపులపై దానికి గల అధికారాన్ని దాని తీర్పు ద్వారా ఖరారు చేసింది, అలా అవసరమైతే ఆర్టికల్ 368 క్రింద రాజ్యాంగ సవరణ ద్వారా ఇప్పుడున్న రాజ్యాంగ (నూట పంతొమ్మిదవ) సవరణ బిల్లు, 2013 ను ఆమోదించ వచ్చు.

సగౌరవంతో,

మీ విధేయులు,

(సల్మాన్ ఖుర్షిద్)

దీని ప్రతిని సమాచారం కొరకు సెక్రటరీ జెనరల్, రాజ్య సభకు పంపుచున్నాము.